క్లుప్తంగా

మైలారంలో 'కనువిప్పు'


కళాజాతను వీక్షిస్తున్న గ్రామస్తులు

వర్గల్(గజ్వేల్): సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పిస్తూ మండల పరిధిలోని మైలారంలో సోమవారం రాత్రి పోలీసులు కనువిప్పు కార్యక్రమం నిర్వహించారు. కళాజాత బృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, శ్యాంసుందర్, కనకయ్య, భిక్షపతి, ఆయా అంశాలను నాటకం, పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్‌ఐ కరుణాకర్‌రెడ్డి సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి వివరించారు. ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్‌చేసి ఫిర్యాదు చేయాలని, బెట్టింగ్‌లతో జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కాదని, మూఢనమ్మకాలను వీడాలని సూచించారు.

స్నేహితుల సాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్రులు

దుబ్బాకటౌన్: ఇటీవల మృతి చెందిన తన స్నేహితుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. రాయపోల్ పాఠశాలలో 2009- 2010లో పదోతరగతి బ్యాచ్‌కి చెందిన బొడ్డు భాస్కర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. విజయం తెలుసుకున్న పూర్వవిద్యార్థులు మంగళవారం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాస్కర్ గతంలో ఒక రోడ్డు ప్రమాదంలో కాలును కోల్పోయాడని, ఇటీవల గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. కార్యక్రమంలో స్నేహితులు స్వామి, శ్రీనివాస్, ఇంద్రకరణ్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభాకర్, ప్రవీణ్, ఎల్లం, మల్లేశం, స్వామి తదితరులున్నారు.

పేదల సంక్షేమమే ప్రధాని లక్ష్యం


మోదీ ఫ్లెక్సీ వద్ద వీరాచారి తదితరులు

అక్కన్నపేట(హుస్నాబాద్): రేషన్ దుకాణాల్లో ప్రధాని మోదీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని బీజేపీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వీరాచారి డిమాండ్ చేశారు. మండలంలోని గౌరవెల్లిలో రేషన్ దుకాణం ఎదుట మంగళవారం మోదీ ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేశ్, స్వరూప, వెంకటేశ్, ప్రవీణ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొనడం వరం


తలంబ్రాలను అందజేస్తున్న బాధ్యులు

దుబ్బాకటౌన్: గోటి తలంబ్రాల దీక్షలో పాల్గొనడం ఒక వరం అని బాలాజీ దేవాలయ చైర్మన్ వడ్లకొండ శ్రీధర్ అన్నారు. గోటి తలంబ్రాల సంకల్ప దీక్షకు మంగళవారం స్వాగతం పలికారు. భద్రాచలం సీతారాముల కల్యాణానికి దుబ్బాక నుంచి 50 కిలోల గోటి తలంబ్రాలు అందించేందుకు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో బాలాజీ ఆలయంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గోటితో వడ్లను వలిచి రామకోటి రామరాజుకు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు లక్ష్మీనరసింహాచార్యులు, ఆలయ బాధ్యులు నాగభూషణం, శ్రీనివాస్, నాయకులు రాజమౌళి తదితరులున్నారు.

అండగా ఉంటాం


కుటుంబాన్ని పరామర్శిస్తున్న శంకర్

సిద్దిపేటరూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీజేపీ కార్యకర్త మొకిల్ల రజినీకాంత్‌రెడ్డి కుటుంబాన్ని మంగళవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ పరామర్శించారు. అధైర్యపడొద్దని, తాము అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట సురేశ్‌గౌడ్, నాయకులు రాజు, కిషోర్, సురేశ్, త్రిలోచన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల కోసమే సన్నబియ్యం

- రేషన్ దుకాణాల్లో పంపిణీ షురూ
- పాల్గొన్న వివిధ నాయకులు


సిద్దిపేటజోన్: సన్న బియ్యం పంపిణీ చేస్తున్న హరికృష్ణ, డీఎస్‌ఓ తనూజ


చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంలో..


కొముురవెల్లి(సిద్దిపేట): గురువన్నపేటలో..


దేవక్కపల్లెలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి తదితరులు


హుస్నాబాద్‌రూరల్: గాంధీనగర్‌లో..


అనంతసాగర్‌లో తహశీల్దార్ హరికిరణ్..


దుబ్బాకలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి


అక్కన్నపేటలో పథకాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ అనంతరెడ్డి తదితరులు


జగదేవ్‌పూర్‌లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నాయకులు

బెజ్జంకి(సిద్దిపేట): పేదలకు కడుపునిండా తిండి పెట్టాలనే రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందజేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని దేవక్కపల్లెలో మంగళవారం ఆయన సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ, సంజీవరెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో..

బెజ్జంకిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, గాగిల్లాపూర్‌లో ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ పంపిణీ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో మండల నాయకులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయే పథకం

నియోజకవర్గ ఇన్‌చార్జి హరికృష్ణ

సిద్దిపేటజోన్/సిద్దిపేటరూరల్: సన్న బియ్యం పంపిణీ దేశచరిత్రలోనే నిలిచిపోయే పథకం అని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి హరికృష్ణ అన్నారు. జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి తనూజతో కలిసి జిల్లా కేంద్రంలోని 10, 14, 43వ వార్డుల్లో సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అత్తు, రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాగరాజు, వహిద్ ఖాన్, ఎల్లం, బుచ్చిరెడ్డి, మహేందర్, వహబ్, గయాజ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే రూరల్ మండల పరిధిలోని పుల్లూరు, నారాయణరావుపేట, జక్కాపూర్ తదితర గ్రామాల్లోని రేషన్ దుకాణాలలో పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో అనిల్‌రెడ్డి, వెంకట్, రామస్వామి, కనకయ్యగౌడ్, అంజిరెడ్డి, బాబేశ్, రాజ్‌వీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంతోషమే లక్ష్యం

దుబ్బాక/తొగుట(దుబ్బాక): పేదల సంతోషమే ఇందిరమ్మ రాజ్యం లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. 15, 19వ వార్డులలోని రేషన్ దుకాణాల్లో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాల్వ నరేశ్, శ్రీనివాస్, రాంచంద్రారెడ్డి, పెద్ద లక్ష్మారెడ్డి, భాగ్యమ్మ, సరోజన తదితరులు ఉన్నారు. అదే విధంగా తొగుట మండలంలోని కాన్గల్ గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. విజయ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, స్వామి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో..

చేర్యాల(సిద్దిపేట): సన్నబియ్యం పంపిణీని పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రారంభించారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయా రేషన్‌షాపుల్లో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేశారు. 9వ వార్డులో పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, ఆకునూరులో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము రవి పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ప్రధాన కార్యదర్శి ఆగంరెడ్డి, కళావతి, చంద్రయ్య, చిరంజీవులు, లింగం, శ్రీనివాస్, నాగరాజు, యాదగిరి, నరేందర్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

కొముురవెల్లిలో..

కొముురవెల్లి(సిద్దిపేట): మండలంలో అయినాపూర్, గురువన్నపేట, పోసాన్‌పల్లి గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మేరుగు కృష్ణ, గురువన్నపేట గ్రామశాఖ అధ్యక్షుడు బ్రహ్మండ్లపల్లి చంద్రం, గుర్రాల శిరీష, మాజీ ఎంపీటీసీ బుడిగే అయిలేని గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జగదేవ్‌పూర్(గజ్వేల్): పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఏఎంసీ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక రేషన్ దుకాణంలో మంగళవారం సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, నాయకులు మల్లేశం, కరుణాకర్, మహేందర్‌రెడ్డి, రాము, నర్సింహారెడ్డి, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం హర్షణీయం..

సిద్దిపేటకమాన్: అర్హులైన వారికి రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం హర్షణీయమని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పట్టణంలోని 34, 37వ వార్డుతో పాటు పలు వార్డుల్లో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. హరికృష్ణ, మార్క సతీశ్‌కుమార్, బాల్‌లక్ష్మి, ఆనంద్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం

అక్కన్నపేట(హుస్నాబాద్): అక్కన్నపేటతో పాటు వివిధ గ్రామాల్లో ఉచిత సన్నబియ్యం పథకాన్ని తహసీల్దార్ అనంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్నబియ్యం పథకం పేద ప్రజలు వరంగా మారనుందన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయిలయ్య, ముత్యాల సంజీవ్‌రెడ్డి, సారయ్య, పులికాశి రమేశ్, గుగులోతు భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్‌లో..

హుస్నాబాద్‌రూరల్: గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, సంపత్, శ్రీశైలం, కర్ర రవీందర్‌రెడ్డి, గాలిపెల్లి శ్రీనివాస్ తదితరులు సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ దొడ్డు బియ్యంతో ఇబ్బందులు పడ్డ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.

రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ

చిన్నకోడూరు(సిద్దిపేట): మండలంలో తహసీల్దార్ హరికిరణ్ సన్నబియ్యం పంపిణీని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డు ఉన్నవారందరికీ ఒక్కొక్కరికీ ఆరుకిలోల చొప్పున పంపిణీ చేస్తామన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత


చెక్కు అందిస్తున్న మల్లేశం తదితరులు

చేర్యాల(సిద్దిపేట): పట్టణ పరిధిదిలోని 9వ వార్డుకు చెందిన ఉడుగుల లింగం కూతురు పూర్ణిమకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.37,500ల చెక్కును మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కాటం మల్లేశం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థిక సహాయం అందేలా చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పూర్ణిమ కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మల్లేశం, దుర్గయ్య, గణేశ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా బీఆర్‌ఎస్సే..

గజ్వేల్‌రూరల్: అన్నదాతలకు అండగా నిలిచింది గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని గజ్వేల్ మండలం అక్కారం మాజీ సర్పంచ్ బాల్‌చంద్రం అన్నారు. గ్రామానికి చెందిన సాయిబాబాకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మంగళవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు విజయ్, చంద్రం, నర్సింహులు, స్వామి, రాజు, భూమయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

మిరుదొడ్డి(దుబ్బాక): మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బొందుగుల నాగరాజు, నేరండ్ల శివాగౌడ్ స్మారకార్థం టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులకు నిర్వహించిన క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. టోర్నీలో 13 టీములకు సంబంధించిన పూర్వ విద్యార్థులు పాల్గొనగా మిరుదొడ్డి గ్రామానికి చెందిన 2013-14 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు విన్నర్‌గా నిలవగా, 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రన్నర్‌గా రాణించారు. గెలుపొందిన జట్లకు రిటైర్డ్ టీచర్ అప్పన్‌కందాడై రాజగోపాలాచారి బహుమతులతో పాటు నగదును అందజేశారు.


బహుమతి అందుకుంటున్న విజేత టీమ్

రేపు పాలీ, డీఈఈ సెట్‌లపై అవగాహన

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పదోతరగతి, ఇంటర్ పూర్తిచేసుకున్న విద్యార్థులకు 3న పాలీసెట్, డీఈఈ సెట్‌లపై అవగాన సదస్సు నిర్వహించనున్నట్లు రామయ్య అకాడమీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఎస్ఆర్‌కే డిగ్రీ కళాశాలలో ఉదయం 10గంటలకు ఈ సదస్సు ప్రారంభమవుతుందని, సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాలకు 94938 99544 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మందుబాబులకు జరిమానా

సిద్దిపేటకమాన్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులకు సిద్దిపేట కోర్టు జరిమానా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని పలు ప్రాంతాలలో తమ సిబ్బందితో కలిసి నిర్వహించిన వాహన తనిఖీల్లో 16 మంది పట్టుబడ్డారు. వారిని కోర్టులో మంగళవారం హాజరుపర్చగా విచారణ జరిపిన న్యాయమూర్తి రూ.28,500 జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు.

6, 7న కల్యాణ రథోత్సవం

మిరుదొడ్డి(దుబ్బాక): శ్రీరామనవమి సందర్భంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయంలో 6, 7న స్వామి వారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చక ధర్మకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6న మధ్యాహ్నం స్వామి వారి కల్యాణ మహోత్సవం, 7న సాయంత్రం ఆరు గంటలకు స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

అధికారుల అండతోనే ఇసుక మాఫియా

బీజేవైఎం రాష్ట్ర నాయకుడు మనోజ్‌కుమార్


మాట్లాడుతున్న మనోజ్‌కుమార్

మద్దూరు(హుస్నాబాద్): రెవెన్యూ, పోలీసు అధికారుల అండతోనే ఉమ్మడి మద్దూరు మండలంలోని ఇసుక మాఫియా రాజ్యమేలుతోందని బీజేవైఎం రాష్ట్ర నాయకుడు సోగాల మనోజ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఇసుక వ్యాపారులు ఎటువంటి అనుమతి లేకుండానే తవ్వకాలు సాగిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ రవాణాను అరికట్టాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నాతాధికారులు స్పందించి వెంటనే అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కుస్తీపోటీలు

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని బుజ్రాన్‌పల్లిలో వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకాలు, పుష్పార్చన తదితర పూజలు చేశారు. రెండో రోజు మంగళవారం ఆలయ ఆవరణలో కుస్తీ పోటీలను నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మల్లయోధులు కుస్తీ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బహుమతులను అందజేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.


బుజ్రాన్‌పల్లిలో కుస్తీపోటీలను తిలకిస్తున్న ప్రజలు

సంక్షిప్త వార్తలు

◆ ప్రారంభమైన పోచమ్మతల్లి ఉత్సవాలు



దుబ్బాక: పట్టణంలోని ఏదుల్లచెరువు వద్ద నూతనంగా నిర్మించిన వరదపోచమ్మ ఆలయంలో మంగళవారం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మాధవానంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నారు.

◆ 6, 7న కల్యాణ రథోత్సవం

మిరుదొడ్డి(దుబ్బాక): శ్రీరామనవమి సందర్భంగా స్థానిక సీతారామచంద్ర స్వామి ఆలయంలో 6, 7న స్వామి వారి రథోత్సవం నిర్వహిస్తున్నట్లు అర్చక ధర్మకర్తలు, దేవాలయ కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 6న మధ్యాహ్నం స్వామి వారి కల్యాణ మహోత్సవం, 7న సాయంత్రం ఆరు గంటలకు స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

◆ వీహెచ్‌పీ నూతన కార్యవర్గం



కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లిలో విశ్వహిందూ పరిషత్ ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవం అయ్యాయి. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బాల నర్సయ్య, ఉపాధ్యక్షుడులుగా నరేశ్, శ్రీశైలం, నర్సింహులు, ప్రధాన కార్యదర్శులుగా గణేశ్, వెంకటయ్య, కార్యదర్శిగా వేణు, రాజ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు రవి, నరేందర్, బాల్‌నర్సు, కరుణాకర్, స్వామి, ఆంజనేయులు, సలహాదారులుగా పాండురంగం తదితరులు ఎంపికయ్యారు.

◆ నేడు రక్తదాన శిబిరం



మిరుదొడ్డి(దుబ్బాక): స్థానిక రామాలయం కల్యాణ మండపంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నైపుణ్య యువజన విభాగం అధ్యక్షుడు పసులకాడి రమేశ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన యువత పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నైపుణ్య ఆర్గనైజేషన్ చైర్మన్ ఐలయ్య, సాయిగౌడ్, ఎల్లయ్య, చంద్రారెడ్డి, నర్సింహులు పాల్గొన్నారు.

◆ సన్నబియ్యం పేరుతో మోసం

అక్కన్నపేట(హుస్నాబాద్): కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను సన్నబియ్యం పేరుతో మోసం చేస్తోందని బీజేపీ మండలాధ్యక్షుడు రామంచ మహేందర్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సన్నబియ్యం పేరుతో దొడ్డు బియ్యం అందజేస్తే ఊరుకోబోమన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధం కావాలని సూచించారు.

◆ ఆర్మీ ఉద్యోగులకు సన్మానం



బెజ్జంకి(సిద్దిపేట): ఇటీవల ఆర్మీలో ఉద్యోగాలు సాధించిన మండలంలోని రేగులపల్లెకు చెందిన ముడికె అరవింద్, బూర రాఘవేంద్ర ప్రసాద్‌కు గ్రామ చావడిలో మంగళవారం మాజీ సర్పంచ్ ఐలయ్య, మాజీ ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, గ్రామస్తులు సన్మానించారు. అరవింద్ మధ్యప్రదేశ్, రాఘవేంద్ర ప్రసాద్ హైదరాబాద్‌లో బాధ్యతలు చేపట్టారు.

◆ జిల్లా జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్ సభ్యులు



చేర్యాల(సిద్దిపేట): నూతనంగా ఎన్నికై న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరెళ్ల వీరమల్లయ్యగౌడ్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రమాదేవిని మర్యాద పూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో ఉపాధ్యక్షుడు సురేందర్, ప్రధాన కార్యదర్శి ప్రణీత్, సహాయ కార్యదర్శి సురేశ్, న్యాయవాదులు యాదగిరిగౌడ్, శ్రీధర్ తదితరులున్నారు.